క్లుప్తంగా

నేడు ఎంపీ రంగయ్య పర్యటన

కళ్యాణదుర్గం: అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య గురువారం బ్రహ్మసముద్రం మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఎంపీ కార్యాలయం నుంచి బుధవారం పత్రికా ప్రకటన విడుదలైంది. ఉదయం 9:30 గంటలకు తీటకల్లు, 10:30 గంటలకు రాయలప్పదొడ్డి, 11:30 గంటలకు బొమ్మగానిపల్లి, బొమ్మగానిపల్లి తండా, 12:30 గంటలకు కన్నేపల్లి, 1:30 గంటలకు భైరసముద్రం, 2:30 గంటలకు నాగిరెడ్డిపల్లి, 3:30 గంటలకు పిల్లలపల్లి, 4:30 గంటలకు ముప్పులకుంట గ్రామాల్లో పర్యటించనున్నారు. పార్టీ మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చురుగ్గా కుల గణన



కూడేరు: కరుట్లపల్లిలో కుల గణన సర్వేని తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ నాగభూషణరెడ్డి

కూడేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణణ సర్వే కూడేరు మండలంలో చురుగ్గా సాగుతోంది. బుధవారం నాటికి 70 శాతం సర్వే పూర్తయినట్లు ఎంపీడీఓ నాగభూషణరెడ్డి తెలిపారు. మండలంలోని మొత్తం 11 సచివాలయాల పరిధిలో 240 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 13,706 గృహాలుండగా అందులో 8,177 గృహాల్లో 19,800 మందికి సంబంధించి సర్వేని పూర్తి చేశారు. ఈ నెల 28లోపు సర్వేని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉద్యోగులు పనిచేస్తున్నారు.

వజ్రకరూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో కుల గణన కార్యక్రమం జోరుగా సాగుతోంది. బుధవారం మండలంలోని గడేహోతురు, వజ్రకరూరు గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు కుల గణన సర్వే చేశారు. ఎంపీడీఓ విజయ లలిత సర్వేను పర్యవేక్షించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం ప్యాకెట్లను చూపుతున్న ఎస్‌ఐ ఆంజనేయులు

బొమ్మనహాళ్: అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తెచ్చి విక్రయిస్తున్న ఓ మహిళను అరెస్టు చేసి ఆమె వద్ద నుంచి 90 (90 ఎంఎల్) కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ఆంజనేయులు బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన మేరకు... బొమ్మనహాళ్ గ్రామానికి చెందిన పింజారి వన్నూరమ్మ కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తెచ్చి అమ్ముతుండగా గ్రామంలో అరెస్టు చేశారు. మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌ఐ తెలిపారు.

'ఎన్‌ఎంఎంఎస్'కు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

బెళుగుప్ప: ఎన్‌ఎంఎంఎస్ పరీక్షల్లో మండల పరిధిలోని దుద్దేకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మనోజ్ కుమార్, తనుష్, నందిని, అనూరాధ స్కాలర్‌షిప్‌కు ఎంపికై నట్లు హెచ్‌ఎం బాలమురళీకృష్ణ తెలిపారు. బెళుగుప్ప, అంకంపల్లి ఉన్నత పాఠశాలల నుంచి మేఘనాబాయి, కళ్యాణి, విరుపాపల్లి, హనిమరెడ్డిపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి భావన, గణేష్‌లు ఎంపికయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

బొమ్మనహాళ్: నేమకల్లు గ్రామానికి చెందిన బోయ బస్సయ్య (41) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 23న ఉరవకొండకు వెళ్తానని చెప్పి వచ్చిన ఆయన తిరిగి ఇంటికి రాలేదన్నారు. బస్సయ్య మతి స్థిమితం సరిగా లేదన్నారు. బొమ్మనహాళ్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిస్తే 9535355356 నంబరుకు సమాచారం ఇవ్వాల్సిని కోరారు.

రోడ్లపై పశువుల సంచారం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పట్టణంలో రోడ్లపై పశువుల సంచారం అధికమవుతోంది. ప్రధాన రహదారులను పశువులు అడ్డాగా మార్చుకున్నాయి. ఆవుల యజమానులను. గతంలో హెచ్చరిస్తూ అధికారులు చర్యలు చేపట్టినా మూణ్నాళ్ల ముచ్చటగానే మారింది. ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద నుంచి పెట్రోల్ బంక్ సర్కిల్, పాత బస్టాండ్ నుంచి మొలకాల్మూరు బస్టాండ్, బళ్లారి బస్టాండ్‌తోపాటు కూరగాయల మార్కెట్‌లో పశువులు రోడ్లపై హల్‌చల్ చేస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

నైపుణ్యాన్ని వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

- యువత సద్వినియోగం చేసుకోవాలి
- ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి



మాట్లాడుతున్న ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీ రంగయ్య

రాయదుర్గం: యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఏపీఐఐసీ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. పట్టణంలోని కణేకల్లు రోడ్డులో ఉన్న బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం నియోజకవర్గ స్థాయి 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పా, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, నియోజకవర్గ క్రీడా పోటీల ప్రత్యేకాధికారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జేఎమ్ నాగరాజు, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ అరవ శివప్పతో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలపట్ల మరింత ఆసక్తి పెంచాలనే లక్ష్యంతో కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు గ్రామస్థాయి నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటుకోవాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో 60 జట్లు పాల్గొంటున్నాయని, ప్రతి జట్టు గెలుపు, ఓటమిని సమానంగా స్వీకరించాలన్నారు. స్నేహపూర్వంగా పోటీలు సాగాలన్నారు. ప్రస్తుత జీవన శైలిలో మానసిక, శారీరక, ఆరోగ్యానికి వ్యాయమం ఎంతో అవసరమని గుర్తుచేశారు. చిన్నప్పటి నుంచి శ్రమతో కూడిన జీవనాన్ని అలవాటు చేసుకోవడంతోనే 60 ఏళ్లు పైబడినా దృఢత్వాన్ని చాటుకుంటున్నానని చెప్పారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా సీఎం వైఎస్ జగన్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. అనంతరం గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్పా మాట్లాడారు. క్రీడల పట్ల ప్రతి విద్యార్థి, యువతలోనూ ఆసక్తి అవసరమన్నారు. 'ఆడుదాం ఆంధా' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను టాస్‌వేసి మెట్టు ప్రారంభించారు. విద్యార్థులతో కలసి కాసేపు కబడ్డీ ఆటలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివా, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, గౌని లావణ్య, శ్రీలక్ష్మి, తట్టే మంజు, పుత్ర, వార్డు ఇన్‌చార్జులు నిజామ్, బషీర్, దివాకర్, ఎంపీడీఓ కొండన్న, ఎంఈఓ-2 వెంకటరమేష్, తాళ్లకెర వీరభద్రారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు దిలవర్‌బాష, రాయంపల్లి సర్పంచ్ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



ఖోఖోలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు

కళ్యాణదుర్గం రూరల్: క్రీడలతోనే మనసికోల్లాసం లభిస్తుందని అనంతపురం ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త ఎంపీ రంగయ్య అన్నారు. బుధవరాం పట్టణంలోని కరణం చిక్కప్ప జూనియర్ కళాశాలలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రంగయ్య మాట్లాడుతూ.. గామీణ ప్రాంతాల క్రీడాకారుల్లో ప్రతిభను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం జగనన్న నిరంతరం కృషి చేస్తున్నారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. కేవలం వారి సామాజికవర్గానికి చెందిన వారు మాత్రమే ఎక్కువ లబ్ధి పొందారని తెలిపారు. పేద ప్రజలను పట్టించుకోలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు తిప్పేస్వామి, మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, కురుబ సంఘం తాలుకా అధ్యక్షుడు దొణస్వామి, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ మారుతమ్మ, ఎంపీడీఓ సాలమాన్, మహిళ నాయకురాలు చందన శివాజీ, మాజీ మండల కన్వీనర్, తిరుమల వెంకటేశులు, ఈఓఆర్‌డీ బాలజీ, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చల్లా కిరణ్, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, డొడగట్ట సూరి, గొల్ల సూరి, మల్లి, క్రీడాకారులు పాల్గొన్నారు.

శ్రీరామరెడ్డి కార్మికులతో చర్చలు సఫలం

కళ్యాణదుర్గం శ్రీరామరెడ్డి కార్మికులతో బుధవారం నియోజకవర్గ సమన్వయకర్త జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. బుధవారం పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా నీరు సరఫర అయ్యాయి. తాగు నీటి సమస్య పరిష్కారంలో చొరవ చూపిన ఎంపీ తలారి రంగయ్యకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు అపిలేపల్లి జట్టు

కుందుర్పి: కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప్ప జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీలు జరిగాయి. ఖోఖో పోటీల్లో మండలంలోని అపిలేపల్లి సచివాలయం జట్టు కంబదూరు జట్టుపై గెలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంపీడీఓ లక్ష్మీనరసింహ తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన ఖోఖో జట్టును సర్పంచ్ అతావుల్లా జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ తదితరులు అభినందించారు. కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో కూడా నియోజకవర్గ స్థాయిలో ఫైనల్‌కు చేరుకున్నట్లు వెల్లడించారు.

ఉరవకొండ

సీఎం సభ విజయవంతం

- సభకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి



ఉరవకొండ: ఉరవకొండలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆసరా బహిరంగ సభ కనీవినీ ఎరగని రీతితో విజయవంతమైందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా అధికారులు, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి వల్లనే వైఎస్సార్ ఆసరా బహిరంగ సభ విజయవంతమైందన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉరవకొండకు మొదటిసారి సీఎం వైఎస్ జగన్ రావడం, సభ సక్సెస్ కావడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. సీఎం జగన్‌పై ఉన్న అభిమానం, ప్రేమకు సభకు వచ్చిన జనమే సాక్ష్యమన్నారు. ఆసరా సభ విజయవంతం చేసిన అక్కాచెల్లెమ్మలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులకు, అన్నీ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

కంబదూరు: విద్యార్థి దశలోనే చట్టాలపై అవగా హన పెంచుకోవాల్సిన అవసరం ఉందని హెచ్‌ఆర్‌సీసీఐ జిల్లా సహాయ కార్యదర్శి గంటల రామాంజనేయులు సూచించారు. బుధవారం మండలంలోని కొత్తూరు ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి, 26న బహుమతులు ప్రదానం చేస్తామని పధానోపాధ్యాయుడు భువనేంద్ర కుమార్ తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ రాణి సుస్మిత



మాట్లాడుతున్న సీడీపీఓ వనజా అక్కమ్మ



ఉరవకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

కళ్యాణదుర్గం రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఆర్డీఓ రాణిసుస్మిత సూచించారు. బుధవారం స్థానిక గర్ల్స్ స్కూల్ ఆవరణలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాణి సుస్మిత, సీడీపీఓ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పురుషులతో సమానంగా అన్ని సౌకర్యాలను మహిళలకు కల్పిస్తోందన్నారు. పట్టుదలతో చదివి, ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాలమాన్ పాల్గొన్నారు.

ఆడపిల్లలను చదివిద్దాం

కంబదూరు: ఆడపిల్లలను చదివించి వారికి మంచి భవిష్యత్ ఇద్దామని సీడీపీఓ వనజా అక్కమ్మ తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో బేటీ బచావో..బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు మధ్యలో చదువు ఆపేయకుండా బాగా చదవుకుని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, కృష్ణవేణి, కస్తూర్బా సిబ్బంది ప్రభావతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని రూపానాయక్ తండాలోని గిరిజన ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. బాలికలకు అసలైన ఆస్తి విద్య ఒక్కటేనని, బాగా చదివి ఉన్నతస్థాయిలో స్థిరపడాలని వక్తలు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం షాలిన్, బంజారా సంఘం నాయకుడు సుబ్రహ్మణ్య నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉరవకొండ: జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజమ్మ, రాబియా మాట్లాడుతూ విద్యతో పాటు అన్నీ రంగాల్లోనూ బాలికలు రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాదాఖలందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



వంతెన నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీ తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి క్షణం రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. బుధవారం మండలంలోని వేదావతి హగరీ నదీపై కన్నేపల్లి వద్ద రూ.30 కోట్లతో నూతనంగా నిర్మించనున్న వంతెన నిర్మాణానికి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏదైన పని చేపడితే అది రేపటి తరాలకు ఉపయోగడేలా ఉంటుందన్నారు. వేదావతి నదిపై వంతెన నిర్మాణంతో అటు రాయదుర్గం-కళ్యాణదుర్గం నియోజకవర్గాల ప్రజల కల సాకారం అవుతుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో నెరవేరనుందని తెలిపారు. వంతెన నిర్మించడంతో ఏళ్ల తరబడి పడుతున్న కష్టాలు కనుమరుగు అవుతాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి , మండల కన్వీనర్ బసవరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగాధరప్ప, దొణస్వామి, గొల్ల సూరి, పోలేపల్లి లోకేష్, పాలబండ్ల చంద్రశేఖర్, పిల్లలపల్లి అంజి, శిరెన్న, మద్రిస్వామి, కేవీఎస్ ఆర్ కన్‌స్ట్రక్షన్స్ నేత వెంకట నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వను విమర్శించే అర్హత నీకెక్కడిది?

- ఎమ్మెల్యే కేశవ్‌పై వైఎస్సార్‌సీపీ నాయకుల ఆగ్రహం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ: 'ప్రజలతో ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి ఆ తర్వాత నియోజకవర్గ ప్రజలకు మొహం చూపించకుండా పోయావు. మళ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో వచ్చి రాజకీయ డ్రామాలు మొదలు పెట్టావు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డిని విమర్శించే అర్హత నీకు లేదు' అంటూ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌పై మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు రాకెట్ల అశోక్, మూలగిరిపల్లి ఓబన్న, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, ఉప సర్పంచ్ వన్నప్ప ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాజీ ఎమ్మెల్యే విశ్వపై చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. స్థానిక మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ స్వగృహం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నమ్మి కేశవ్‌కు ఓటు వేసిన ఉరవకొండ ప్రజలను ఆయన నిలువునా మోసం చేశారని విమర్శించార. ప్రతి పనిలో పర్సెంటేజీలు తీసుకొనే కేశవ్.... విశ్వేశ్వరరెడ్డి కమీషన్ల పక్షి అనడం దుర్మార్గామన్నారు. కేశవ్‌ను మించిన కమీషన్ల పక్షి ఎవరూ లేరన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున జరిగాయన్నారు. కేశవ్ ఓడినా.. గెలిచినా సంపాదన కోసమే బతుకుతాడన్నారు. అయితే విశ్వ ... ఓడినా.. గెలిచినా ప్రజల మధ్య ఉంటారని స్పష్టం చేశారు.

చంద్రబాబువి చిత్తశుద్ధి లేని హామీలు

- ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు విమర్శ



ప్రజలతో మాట్లాడుతున్న ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి

రాయదుర్గం: చిత్తశుద్ధి లేని హామీలు ఇవ్వడం, ప్రజలను వంచనకు గురిచేయడం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యలా మారిందని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి విమర్శించారు. బుధవారం 31, 32వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిలర్లు తాడురు భాగ్య, కొంతెం దేవరాజు, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, నాయకుడు పొరాళ్ల శివ, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మెన్ మేకల శ్రీనివాసులు, ఇతర నాయకులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు 610 తప్పుడు హామీలిచ్చి, వాటిలో ఎన్ని నెరవేర్చాడో చంద్రబాబును నిలదీయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. ఓటువేసినా, వేయకపోయినా అర్హత ఉంటేచాలు సంక్షేమ పథకాలు ఇంటికే చేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాలకు రూ.2.34 లక్షల కోట్లు చేర్చారన్నారు. పట్టణ దాహార్తి తీర్చిన ఘనత దివంగత నేత వైఎస్సార్‌దేనన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ గెలుపు చరిత్రాత్మక అవసరమని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, పుత్ర, కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జులు తాడూరు కృష్ణమూర్తి, దివాకర్, నిజామ్, పార్టీ నాయకుడు తాళ్లకెర వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గజమాలతో సత్కారం

పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ రీడింగ్‌రూమ్ అధ్యక్షుడిగా ఆర్‌టీ కాంతారెడ్డి ఏకగ్రీవంగా ఎంపిక కావడంతో వారి కమిటీ బృందంతో కలసి వెళ్లి ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని గజమాలతో సత్కరించారు. తమ కమిటీ ఏకగ్రీవానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మిఠాయిలు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోపూరి వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి జీ నారాయణస్వామి, సహాయ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

తప్పిన భల్లూకాల బెడద

రాయదుర్గం: పట్టణ నడిబొడ్డులోని దాసప్ప రోడ్డు కేబీ థియేటర్ సమీపాన వక్ఫ్‌బోర్డు భూముల్లో పెరిగిన కంపచెట్లలో తలదాచుకున్న భల్లూకాలు ఎట్టకేలకు బుధవారం వేకువజామున బయటకెళ్లాయి. అటవీశాఖ అధికారి ఆంజినేయులు తెలిపిన మేరకు.. సోమవారం అర్ధరాత్రి దాటక కొండ ప్రాంతం నుంచి రెండు భల్లూకాలు పట్టణంలోకి చొరబడ్డాయి. మంగళవారం తెల్లారేసరికి దాసప్పరోడ్డుకు చేరుకున్నాయి. వాహనాల శబ్దం మొదలుకావడంతో కంపచెట్ల వద్ద తలదాచుకున్నాయి. ఉదయం 8 గంటల ప్రాంతంలో ఓ భల్లూకం కనిపించడంతో ప్రజలు భీతిల్లిపోయారు. ఈ క్రమంలోనే అటవీ అధికారులు రాత్రంతా గస్తీ నిర్వహించారు. బుధవారం వేకువజామున వారికి భల్లూకాలు కనిపించాయి. ఒకటి రైల్వే స్టేషన్ వైపు, మరోటి సిద్దుల కొండ వైపు అడవిలోకి వెళ్లిపోయాయి. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తమకు సహాయంగా వైఎస్సార్ సీపీ నాయకుడు పొరాళ్ల శివ, వార్డు ఇన్‌చార్జు నిజామ్ ఉన్నట్లు ఆయన తెలిపారు.

దుకాణాలపై అధికారుల దాడులు



ఎరువుల దుకాణంపై కేసు నమోదు చేస్తున్న లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ శంకర్

రాయదుర్గంటౌన్: పట్టణంలోని పలు దుకాణాలపై తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ శంకర్ బుధవారం ఆకస్మిక దాడులు చేశారు. వీపీ బజార్ సమీపంలోని గౌరి శంకర్ ఫర్టిలైజర్ షాపులో లక్ష్మీ కంపెనీకి చెందిన స్ప్రెయర్‌లో ఎంఆర్‌పీ గాని, తయారీ తేదీ లేకపోవడంతో కంపెనీ నుంచి రూ.20 వేల అపరాధ రుసం వసూలు చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అనంతపురం రహదారి ఆర్టీసీ డిపో వద్ద గల ఎస్ఆర్ ఆటో మొబైల్స్‌లో ఎల్ఈడీ లైట్ల విక్రయంలో కూడా నిబంధనలు ఉల్లఘించినట్లు తేలడంతో యజమానికి రూ.3 వేల అపరాధ రుసం విధించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయనతోపాటు టెక్నికల్ అసిస్టెంట్ ప్రకాష్, టెక్నీషియన్ సురేష్ పాల్గొన్నారు.

రైతుకు నష్టం కలిగించొద్దు



చింతపండు మార్కెట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

రాయదుర్గం: చింతపండు మార్కెట్‌కు వచ్చే రైతులకు నష్టం కలిగించేలా వ్యవహరించరాదని రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మన్ బోజరాజ్‌నాయక్, వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు సూచించారు. బుధవారం స్థానిక మార్కెట్‌యార్డులో కార్యదర్శి ఎమ్ శ్రీనివాసులుతో కలసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు కష్టానికి ప్రతిఫలం దక్కేలా కృషి చేయాలన్నారు. తూకాలు, ధరల్లో రాజీ పడరాదన్నారు. మొదటి రోజు 11.50 క్వింటాళ్లు మాత్రమే ప్రారంభించారు. ఇందులో క్వింటా ప్లవర్ రకం రూ.6 వేల నుంచి రూ.9 వేలు, కర్పాలి రూ.10,500 నుంచి రూ.17,600 ధర పలికిందని యార్డు కార్యదర్శి తెలిపారు. అనంతరం చైర్మన్ తన చాంబర్‌లో వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కార్యదర్శి ఎమ్ శ్రీనివాసులు, ఇతర పాలక పక్ష సభ్యులతో కలిసి సాధారణ సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 ఆర్థిక ఏడాదిలో రూ.1.20 కోట్ల పన్ను వసూళ్ల లక్ష్యం కాగా, ఇప్పటికే రూ.78.86 లక్షలు పూర్తిచేశారని చెప్పారు. మిగిలిన రూ.41.14 లక్షలు మరో రెండు నెలల్లో వసూలు చేయాల్సి ఉందన్నారు. ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలంటూ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో యార్డు సూపర్‌వైజర్ యాలేరు రమేష్, జేఎమ్‌సీ ఓబుళేషు, ఇతర సిబ్బంది, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

వైభవంగా ఊరిదేవర



ప్రత్యేక పూజలు అందుకున్న కొల్లాపురమ్మ దేవి

రాయదుర్గం రూరల్: మండలంలోని బొమ్మక్కపల్లిలో బుధవారం ఊరిదేవర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు మంగళవారం రాత్రి అమ్మవారికి గంగపూజ, అభిషేకం, ఆకుపూజ నిర్వహించారు. మొక్కులు ఉన్నవారు వేపమండలాలు ధరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు గావించారు. రాత్రి అమ్మవారి దున్నపోతును గ్రామంలో డప్పు వాయిద్యాల నడుమ ఊరేగించారు. బుధవారం తెల్లవారుజామున జంతు బలి ఇచ్చి, గ్రామానికి శాంతి కలగాలని, రైతుల ఇంట పాడిపంటలు వెల్లివిరియాలని గ్రామం చుట్టూ పొలి చల్లారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి మాంసాహారంతో కూడిన విందు భోజనం చేసి, సంబరాలు చేసుకున్నారు.

445 మందికి వైద్య చికిత్సలు



క్యాంపులో సేవలందిస్తున్న స్పెషలిస్ట్ వైద్యులు

రాయదుర్గంటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాలు పేదలకు వరమని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 7వ సచివాలయం పరిధిలోని 11,17 వార్డు ప్రజలకు భంభంస్వామి లేఅవుట్‌లోని వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్పెషలిస్టు వైద్యులు ఉమామహేశ్వర్, అజార్‌ఖాన్, ప్రదీప్తి, మోమిన్ ఇబ్రహీం శిబిరానికి హాజరై వైద్య సేలందించారు. ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. దాదాపు 445 మందికి సేవలు అందజేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ నెల 31న బుధవారం 8వ సచివాలయ పరిధిలోని వార్డులకు ఆరోగ్య శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు.

నేటి నుంచి నియోజకవర్గ స్థాయి పోటీలు

కూడేరు: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో నియోజకవర్గ స్థాయి పోటీలు గురువారం నుంచి ఉరవకొండలోని ఎస్‌కే ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్‌లో ప్రారంభమవుతాయి. ఈ పోటీల్లో కూడేరు మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడా జట్లు పాల్గొననున్నాయి. క్రికెట్‌లో ఉదిరిపికొండ సచివాలయ జట్టు, కబడ్డీలో కూడేరు సచివాలయం-1 జట్టు, వాలీబాల్‌లో పి.నారాయణపురం జట్టు, మహిళా బాడ్మింటన్ విభాగంలో గొటుకూరు, పురుష విభాగంలో కూడేరు-1 సచివాలయ జట్టు పాల్గొంటాయని ఎంపీడీఓ నాగభూషణరెడ్డి తెలిపారు.